

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

మంచిర్యాల కలెక్టరేట్, (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అందరం సమష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకటరమణతో కలిసి బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. బాలల హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

పేదలకు 25 శాతం సీట్లు కేటాయించాలని వినతి

మంచిర్యాల కలెక్టరేట్, (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమవేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందించారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

తొలకరి జల్లులకే తొందరపడొద్దు..

- దుక్కులు సిద్ధం చేసుకోవాలి
- భూమిలో తడి ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలి

7

పల్లెల్లో రేషన్ కష్టాలు



- సన్న బియ్యం తెచ్చుకోవాలంటే కిలోమీటర్లు నడవాల్సిందే..
- షాపులు ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి



రేషన్ దుకాణం లేకపోవడంతో వాహనంలో రేషన్ సరకులకు వెళ్తున్న తంగళ్లపల్లి గ్రామస్థులు

భీమిని, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పోయిన ఉగాది నుంచి రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తోంది. అంతకు ముందు వరకు దొడ్డుబియ్యం అందివ్వడంతో ఎక్కువ శాతం లబ్ధిదారులు వాటిని తినలేక అమ్ముకున్న పరస్థితులు చూశాం. అయితే సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అయినా ఇక్కడ కొన్ని గ్రామాల లబ్ధిదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఎందుకంటే రేషన్‌దుకాణాలు గ్రామాల్లో లేక మైళ్ల కొద్దీ నడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఇతర పనులను పక్కన పెట్టి గ్రామస్థులు కొంతమంది కలిసి రేషన్ బియ్యం కోసం ప్రత్యేకంగా ఏదోఒక కార్యక్రమానికి వెళ్లినట్లు వెళ్లాల్సిన పరిస్థితి. పేద లకు రేషన్‌బియ్యం అందించే చౌకదుకాణాలు అందు బాటులో లేక పోవడంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామాల పరిధిలోని అమ్లెట్ విలేజిల్లో రేషన్ దుకాణాలు అందుబాటులో లేకపోవడం తో కిలో మీటర్ల దూరం నడిచి లేదా ఆటోల ద్వారా రేషన్ సరకులను తెచ్చుకోవాల్సి వస్తోంది. నెలనెల రేషన్‌బియ్యం తెచ్చుకోవడం ఒక ప్రహసనంగా మారింది. దీనికోసం సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించక పోవడం గమనార్హం. భీమిని మండలంలో 4,107మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో అక్కలపల్లి, బిట్టూరుపల్లి, రాజారం, పెద్దగుడిపేట, చిన్న తిమ్మాపూర్, తంగళ్లపల్లి, పెద్దపేట గ్రామాల్లో రేషన్ షాపులు లేకపోవడంతో 4నుంచి 5కిలో మీటర్లు నడిచి లేదా ఆటోల ద్వారా రేషన్ సరకుల కోసం రావడం ఎంతో ప్రయా సగా మారింది.

దూరభారంతో తప్పని తిప్పలు....

పెద్దతిమ్మాపూర్, చిన్నతిమ్మాపూర్, తంగళ్లపల్లి గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో 15 కిలోమీటర్ల పరిధిలోని దహగాం మండలంలోని సాలిగాం గ్రామానికి వెళ్లి రేషన్‌సరకులు తీసుకోవాల్సి వస్తుంది. పెద్దగుడిపేట గ్రామస్థులు రేషన్ సరకులకోసం మల్లీడి గ్రామానికి 6కిలోమీటర్లు, రాజారం గ్రామస్థులు 3కిలో మీటర్ల దూరంవెళ్లి మల్లీడి గ్రామానికి వెళ్లి, అక్కలపల్లి గ్రామస్థులు ఖర్జీభీంపూర్ గ్రామంలోని 2 కిలోమీటర్లు, పెద్దపేట గ్రామస్థులు 2కిలో మీటర్ల పరిధిలోని వడాల చౌకదుకాణానికి వెళ్లాల్సి వస్తోంది. ఆయా గ్రామాల ప్రజలు రేషన్ బియ్యం కోసం ఇంత దూరం వెళ్లక తప్పని పరిస్థితి దాపురించింది.

రేషన్ గోడు వినేదెవరు....

రేషన్ కోసం మండలంలో పలు గ్రామాల ప్రజలు పడుతున్న అవస్థల గురించి రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులకు గ్రామస్థులు, తాజా మాజీ సర్పంచులు పలుసార్లు ఏకరువు పెట్టినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఎక్కడి వేసిన గొంగడి అక్కడిలా..

(తరువాయి 7లో)

కలెక్టరేట్ ఎదుట కేబుల్ టీవీ ఆపరేటర్ల ధర్నా



ధర్నా చేస్తున్న కేబుల్ టీవీ ఆపరేటర్లు

నస్పూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : కేబుల్ టీవీ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట కేబుల్ టీవీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా జరిగింది. జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణాలకు చెందిన కేబుల్ టీవీ ఆపరేటర్లు ఇక్కడకు తరలివచ్చారు. కలెక్టరేట్ చౌరస్తా నుంచి ప్రధాన ద్వారం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళనకు దిగారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ ఏఓ రాజేశ్వర్‌కు అందించారు. అలాగే విద్యుత్‌శాఖ అధికారి వినతి అందజేశారు. అనంతరం కేబుల్ టీవీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గూడ రాంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు దోమల రమేష్‌లు మాట్లా డుతూ కేబుల్ టీవీ ద్వారా ప్రతిఇంటికి తక్కువ చార్జీలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రసారాలను, వినోద చానళ్లను చూపిస్తున్నామన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న తమపై విద్యుత్‌పోల్ బిల్లు పెంచాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఆపరేటర్లపై భార పడుతుందని, విద్యుత్ పోల్ బిల్లు పెంచితే మోయలేని భారం పడుతుందన్నారు. తామే పోల్ బిల్లు చెల్లిస్తున్నమని, ఇరత నెట్ కార్పోరేట్ సంస్థలు స్తంభాలను వాడుతున్నరని, కానీ పోల్ బిల్లు చెల్లించడంలేదన్నారు. కేబుల్ టీవీల రీచార్జీలు తగ్గిపోయయాన్నారు. ప్రభుత్వం ఆలోచించి పోల్ బిల్లును రద్దు చేయాలని విన్నవించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కేబుల్ టీవీ ఆ పరేటర్స్ అసోసియేషన్ నాయకులు భాస్కర్ల రాజేశం, గాండ్ల సత్యం, పంబాల తిరుపతి, వెంకన్న,రాజేందర్, రవీందర్, మల్లేష్, రాజు, శేఖర్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

చెన్నూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజలు అనేకసమస్యలతో సతమతమవుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయా లన్నారు. చెన్నూరు మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. చెన్నూరు పట్టణం పక్కనే గోదావరి ఉన్నా శాశ్వతంగా తాగునీరు అందించడం లేదని, వెంటనే తాగు నీరందించాలన్నారు. అలాగే చెన్నూరు పట్టణంలో ప్రజలు ఇండ్లు కట్టుకోవాలంటే ఇసుక దొరకడం లేదని, చెన్నూరు పట్టణం పక్కనే గోదావరి నది వద్ద ఉన్నా ఇసుకకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం ఏంటని మండిప డ్డారు. ముఖ్యంగా చెన్నూరు పట్టణంలో దహన సంస్కారాలు చేయాలంటే ఇప్పటికి శ్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, శ్మశాన వాటికను వెంటనే నిర్మించాలన్నారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలు సరిగ్గా లేక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీటిని నిర్మించాలన్నారు. చెన్నూరులో నిర్మించిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం పూర్తయినా ప్రారంభించలేదని వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట బీజేపీ కౌన్సిల్ సభ్యుడు బత్తుల సమ్మయ్య, పట్టణాధ్యక్షుడు తుమ్మ శ్రీపాల్, నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు



మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానిస్తున్న కళాకారులు

మందమర్రిటౌన్, జూన్ 12 (ఆంధ్ర జ్యోతి) : రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రిగా నియమితులైన వివేక్‌వెంకటస్వామిని జిల్లా నృత్య కళా సమాఖ్య కళాకారులు గురువారం హైద్రా బాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో మంత్రిని సన్మానించారు. కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్లమధుకర్, రామగిరిఅర్జున్, లక్ష్మ ణ్, రమేష్‌బాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్ : ఇటీవల మంత్రి పదవీ చేపట్టిన చెన్నూరు ఎమ్మెల్యే వివే క్‌వెంకటస్వామిని గురువారం హైద్రాబా ద్‌లోని ఆయన నివాసంలో మాదిగ హక్కుల దండోరా, లెదర్‌పార్కు సాధన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. విజయ్‌కుమార్, రాజనర్సు, రమేష్, భీమయ్య, రవి, సంపత్, సుమన్, రామకృష్ణ పాల్గొన్నారు.

మోగిన బడి గంట..

- సంతోషంతో బడిబాట పట్టిన విద్యార్థులు.
- పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందజేత



వెల్గనూర్‌లో స్కూల్‌కు వచ్చిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు బెలూన్ ఇస్తున్న స్వాగతం

దండేపల్లి జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బడి గంటలు మోగాయి.. పాఠశాల తలుపులు తెరుచుకున్నాయి. గురువారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థులు బడిబాట ప ట్టారు. సంతోషంతో పిల్లల తల్లిదండ్రులు చిన్నారి పిల్లలను పాఠశాలలకు పంపించేందుకు పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధంచేసి స్కూల్‌బస్సులో పాఠశాలకు పంపించారు. మరికొంత మంది విద్యార్థులు పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో సం తోషంగా పుస్తకాలను పట్టుకుని పాఠశాలకు కాలినడకన బయలుదేరారు. ఇన్ని రోజులు వేసవిసెలవులో ఆటపాటలతో గడిపిన చిన్నారులు ఇప్పుడు పుస్తకాలతో కుస్తీపట్టనున్నారు. బ్యాగులు బుజాన వేసుకొని బడి బాట పట్టారు. పాఠశాలకు వచ్చిన విద్యా ర్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. దీంతో పాఠశాలలో విద్యార్థులతో సందడి నెలకొంది.

-మిగతా 7లో

పదవి కాదు.. ఏం చేశామన్నదే ముఖ్యం

- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు
- నూతన పాఠశాల, కళాశాల భవనాల ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, డీసీసీ

లక్షెట్టిపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మనం ఏపదవి పొందాం అన్నది ముఖ్యం కాదని, ప్రజలకు ఏం చేసామన్నదే ముఖ్య మని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు అన్నారు. పట్టణంలో 10కోట్ల నిధులతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల, కళా శాల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద వి ఈరోజు ఉంటుంది రేపు ఉండదు. కానీ నాయకుడు అనే వాడు ప్రజల్లో చిర కాలం నిలిచిపోవాలి అన్నదే తనకు చిన్నతనంలో ఇదే పాఠశాలలో గురువులు బోధించిన మంచి మాట అన్నారు. అదే సంక ల్పంతో ఈరోజు ఇక్కడ ఈభవనాలను పట్టు వదలని విక్రమార్కుడిలా అనుక్షణం పర్యవే క్షిస్తూ పూర్తిచేసి విద్యార్థులకు అందుబా టులో ఉంచానన్నారు. రానున్న 50ఏళ్ల వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని హంగులతో హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలకు యూనివర్శిటీలకు దీటుగా నిర్మించి అప్పగించామన్నారు. పదేళ్లలో పాఠశాలలు పునఃప్రారంభం అయిన నాడే పుస్తకాలు యూనిఫాం ఇచ్చిన రోజు ఉందా అని సభలో ఉన్న నాయకులను, విద్యార్థులను, సి బ్బందిని ప్రశ్నించారు. కానీ ఈ యేడు ప్రతీఒక్క విద్యార్థికి యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఇదే వేది కలో అందజేస్తున్నామన్నారు. గత విద్యాసంవత్సరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు వాళ్ల తల్లిదండ్రులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించి జ్ఞాపి కలను అందజేసారు. అంతకు ముందు కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపి బాస్కర్, జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, డీఐవో అంజయ్య, డీఈవో యాదయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల భవ నాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీఈవో గణపతి, ఎంఈవో శైలజ. తహ సీల్దార్ దిలీప్ కుమార్, శ్రీనివాస్ దేశ్‌పాండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మన్‌రావు, హెచ్ఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఐటీఐలను అభివృద్ధి చేస్తా ..

- మంత్రి వివేక్‌వెంకటస్వామి



హైద్రాబాద్‌లోని ఐటీఐలో మట్లాడుతున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్, జూన్ 12 (ఆంధ్ర జ్యోతి) : ఐటీఐ ఇన్‌స్టిట్యూట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం హైద్రాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ శిక్షణశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐటీఐ ప్రిన్సిపాళ్ల అవగాహన సదస్సు కార్యక్రమానికి మంత్రి అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఐటీఐలు దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలవాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌లకోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఐటీఐలో ఎక్కువగా అడ్మిషన్‌లు జరిగేలా ప్రిన్సిపాలు దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు మంచి స్కిల్స్ నేర్పించి ఉద్యోగాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్ల దేనని తెలిపారు. మందమర్రి ఐటీఐలో సరైన సౌకర్యాలు లేవని తనదృష్టికి వచ్చిందని సమస్యలను పరిష్కరించాలన్నారు. తన తండ్రి దివంగత కాకా వెంకట స్వామి కార్మికశాఖ మంత్రిగా పనిచేశారని, ఆశాఖ తనకు దక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో60 ఐటీఐ ఇన్‌స్టిట్యూట్‌లు ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ పనిచేస్తానని తెలిపారు. కేంద్రం నుంచి నిధులు వచ్చేలా కృషి చేస్తానని స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల నిర్వహణ కోసం 4వేలకోట్ల బడ్జెట్ అవసరమని పేర్కొన్నారు. ఐటీఐలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కాగా మొదటి సారి వచ్చిన మంత్రిని ప్రిన్సిపాళ్ల ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మో..పిడుగు

- పిడుగు బారిన పడి చనిపోతున్న రైతులు

6

ఏరువాకా సాగారో..

- అరక సాగంగా.. పుడమి మురవంగా
- వానాకాలం సాగుకు రైతన్న సన్నద్ధం



లింగాపూర్ శివారులో పంటపొలంలో పత్తి విత్తనాలు విత్తుతున్న రైతు కూలీలు

దండేపల్లి జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆకాశం లో నల్ల మబ్బు ఉరిమింది.. వర్షమై కురిసింది.. సాగుకు సిద్ధం చేసింది... రైతన్నల్లో సంబురం నింపింది... కాడెద్దులతో పొలంబాట పట్టించింది.. దండేపల్లి మండలంలో మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులు కుటుంబ సభ్యులు సహా, కూలీలు పొలంపనుల్లో నిమగ్నం అయ్యారు. రైతులు తమ పంటపొలాల్లో పత్తికర్రలను, పిచ్చిమొక్కలను తొలగిస్తూనాగలితో, ట్రాక్టర్లతో దుక్కులు దున్నుతూ మరోవైపు పంట పొలాల్లో సేంద్రియ ఎరువులను తరలించడంలో రైతులు నిమ గ్నమవుతున్నారు. పలు గ్రామాల్లోని రైతులు కూలీలతో పత్తివిత్తనాలను నాటుతున్నారు. మరికొందరు రైతులు పశువుల ఎరువులు పొలంలో చల్లి రెండు మార్లు దున్ని విత్తనాలు విత్తుతున్నారు. దీంతో గ్రామాల్లోని ఎక్కడ చూసిన రైతులు పంటలను సన్నద్ధం చేయ డంలో నిమగ్నమయ్యారు.



వర్షకాలం ప్రారంభంలో దర్శనమిస్తున్న ఆరుద్ర పురుగులు

వ్యవసాయానికి రైతులకు శుభసూచకం ఆరుద్ర

ఈసారి రోహిత్ కార్తె ఆరంభంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వ్యవసాయానికి శుభ సూచకగా భావించే ఆరుద్ర పురుగులు దండే పల్లి మండలంలో కురుస్తున్న వర్షాలకు పంటపొలాల్లో ఈవిధంగా దర్శనమిచ్చాయి. ఖరీఫ్ సీజ న్ ప్రారంభంలో ఆరుద్ర పురుగులు పొలాల్లో కనిపిస్తే పంటలకు శుభ సూచక మని రైతులు భావిస్తున్నారు.

బీజేపీ పాలనలో దేశ సమగ్రాభివృద్ధి


మాట్లాడుతున్న ఎంపీ నగేష్, పాల్గొన్న నాయకులు

ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ దేశం సమగ్ర అభివృద్ధి దిశగా సాగుతున్నదని. కాగజ్‌నగర్ కంజర్వేషన్ రిజర్వేషన్‌గా తీసుకు వచ్చి జీవో 49కి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ఎంపీ గేడెం నగేష్ అన్నారు. 11ఏళ్ల బీజేపీ పాలనకు సంబంధించి గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే హరీష్‌బాబుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. ఆర్థికాభివృద్ధిలో 11వ స్థానంలో ఉన్న భారతదేశంలో నాలుగో స్థానంకు వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో మూడో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పటిష్ట భారత్‌గా దేశం అవతరిస్తుందన్నారు. ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 143 సెల్‌ఫోన్ టవర్ల ప్రతిపాదించారని చెప్పారు. ఇందులో 80 టవర్లు వేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పీవీటీజీల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు జోడేఘాట్‌లో పర్యాటకాభివృద్ధి కోసం మరింత ప్రయత్నం చేస్తామని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు, నాయకులు కోట్నాక విజయ్, సొల్లు లక్ష్మి, చక్రపాణి, మురళీధర్, విజయ్‌కుమార్, ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారుల నిరసన


ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో గురువారం జుబ్లీ మార్కెట్‌లోని కూరగాయల వ్యాపారులు నిరసన చేపట్టారు. కొంత మంది వ్యాపారులు జుబ్లీ మార్కెట్‌లో కాకుండా వివేకానంద చౌక్‌లోని పాత మార్కెట్‌లో విక్రయిస్తున్నారని నిరసిస్తూ వివేకానంద చౌక్ ఎదుట కూరగాయల బుట్టలతో రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం అందరు వ్యాపారులు జుబ్లీ మార్కెట్‌లోనే కూరగాయలు విక్రయించాల్సి ఉందన్నారు. కానీ కొంత మంది కావాలనే పాత మార్కెట్ సమీపంలో కూరగాయలు విక్రయిస్తున్నారని దీంతో తాము నష్ట పోవాల్సి వస్తుందన్నారు. అందరు జుబ్లీ మార్కెట్‌లోనే కూరగాయలు విక్రయించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని పంపించారు.

చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు వ్యాప్తి చేస్తున్న ఒకరి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ ముత్యం రమేశ్

సిర్పూరు(టి), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చైల్డ్‌పోర్నోగ్రఫీ వీడియోలు వ్యాప్తి చేస్తున్న ఒకరిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మండల కేంద్రంలో కౌటాల సీఐ ముత్యం రమేశ్ గురువారం వివరాలు వెల్లడించారు. సిర్పూరు(టి) మండలంలోని బెంగాలీ క్యాంపుకు చెందిన అలోక్బాల(28) అనే వ్యక్తి ఏడాది కాలంగా చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు చూడడం, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తుండడంతో గురువారం కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామని చెప్పారు. ఢిల్లీలోని నేషనల్ క్రైం రికార్డు బ్యూరో అధికారులు జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని అన్నారు. ఈ మేరకు బెంగాలీ క్యాంపుకు చెందిన అలోక్బాల అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలను చూడటం, సోషల్ మీడియాలో ప్రసారం చేసినట్టు ఒప్పుకున్నాడని తెలిపారు. సిర్పూరు(టి) కోర్టులో హాజరు పర్చగా రిమాండుకు తరలించామని ఆయన వివరించారు. సమావేశంలో ఎస్సై ఎం కమలాకర్ పాల్గొన్నారు.

అమ్మో.. పిడుగు



- వర్షాకాలంలో పిడుగు బారిన పడి చనిపోతున్న రైతులు
- స్వీయ జాగ్రత్తలు పాటించాలని నిపుణుల సూచన

వాంకిడి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏటా వర్షాకాలంలో పిడుగుపాటుకు గురై వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు మృతి చెందుతున్నారు. మూగజీవాలూ మృత్యువాతపడుతున్నాయి. ఒక్క సారిగా వాతావరణంలో వచ్చిన మార్పులతో గా లులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపరులు పిడుగు బారిన పడి చనిపోతున్నారు. కొన్నేళ్లక్రితం మండలంలోని కనర్‌గాం, లంజన్‌వీర, ఇంధాని, సరండి, చౌపన్‌గుడతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పిడుగు పాటుకు గురై పలువురు మృతి చెందారు. ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటిస్తే పిడుగు పాటు నుంచి రక్షించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

● సాధారణంగా..

సాధారణంగా ఏప్రిల్ నుంచి జూలై వరకు పిడుగుల తీవ్రత అధికంగా ఉంటుంది. మేఘాల నుంచి భూ ఉపరితలాన్ని తాకే శక్తిమంతమైన ప్రవాహం పిడుగు. వాతావరణం చల్లబడినప్పుడు మేఘాలలో ద్రవ, ఘణ పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటికి బలమైన గాలి తోడైనప్పుడు నీరు, మంచు బిందువులు మధ్య రాపిడి ఏర్పడుతుంది. ఫలితంగా మేఘాలలో కొన్ని వేల కోట్ల పాటిటివ్, నెగటివ్ చార్జీలు ఏర్పడతాయి. ఇవి ఒక దానికొకటి ఆకర్షించుకున్నపుడు అమితమైన విద్యుచ్ఛక్తి, వేడి పుడుతుంది. ఒక పిడుగు సుమారు 30కోట్ల వోల్టుల విద్యుత్తు శక్తిని కలిగి ఉంటుంది. పిడుగులు చుట్టూ ఉన్న గాలిని రెప్పపాటులో వేడెక్కించి భయంకరమైన శబ్దన్ని సృష్టిస్తాయి. వర్షం కురిసే సమయంలో కేవలం మేఘాలలోనే కాదు నేలపై ఉండే ఎత్తైన ప్రదేశాలు, చెట్లు, లోహాల వంటి వాటిపై కూడా పిడుగులు పడుతుంటాయి. ఎత్తైనచెట్లు, అపార్టు మెంట్లు, విశాలమైదానాలు, భవణాలు, డాబాలు, కరెంటు స్తంభాలు వంటి లోహాలు పిడుగును ఆకర్షిస్తుంటాయి. పిడుగు పాటుకుగురై గాయపడిన వాళ్ల తర్వాత జ్ఞాపకశక్తి తగ్గి పోవడం, పక్షవాతంవంటి శారీరక సమ్యలకు గురవుతున్నారు. 2015లో విడుదల చేసిన జీవో2 ప్రకారం పిడుగు పాటుకు గురై మనిషి మృతిచెందితే రూ.6లక్షలు, పశువులు మృతి చెందితే రూ.30వేలు ఎక్స్‌గ్రేషియా (పరిహారం) ఇవ్వాలి.

● ఇవి పాటించాలి..

- వర్షం పడుతున్న సమయంలో ఎత్తయిన చెట్లు, సెల్‌టవర్లు, స్తంభాలు, కొండల వద్దకు వెళ్ల కూడదు. విద్యుత్తు నియంత్రికలకు దూరంగా ఉండాలి.
- కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, గేమ్ సిస్టమ్‌లు, విద్యుత్తు స్టవ్‌లు, ఇతర విద్యుత్తు పరికరాలు ఉపయోగించవద్దు. వర్షం కురిసినప్పుడు విద్యుత్తు సరఫరా హెచ్చుతగ్గుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.
- పొలాల్లో పని చేయడం, పశువులను మేపడం, చేపలు పట్టడం వంటివి చేయొద్దు. ప్రయాణాలు చేయకపోవడం మంచిది. చెరువుకుంటలు, ఈత కొలనులు వంటి బహి రంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి.
- తలదాచుకునేందుకు ఆశ్రయం లేనప్పుడు తనకు తానుగా మోకాళ్లపై చేతులు, తల పెట్టి దగ్గరగా బంతిలా ముడుచుకొని కూర్చోవాలి. దీని వల్ల విద్యుత్తు ప్రవాహం ముప్పు తక్కువగా ఉంటుంది. చెవులు మూసుకోవడం ద్వారా తరంగాలు లోపలికి వెళ్లకుండా చూసుకోవచ్చు.
- భూమిపై అరికాళ్లు పూర్తిగా ఆనించకుండా వేళ్లపై నిలబడాలి. నీటిలో ఉంటే సాధ్యమైనంత వరకు తొందరగా బయటకు రావాలి.
- ఆటవి ప్రాంతంలో ఉంటే మరుగుజ్జు, చిన్న చెట్ల కింద ఆశ్రయం పొందాలి.
- గుంపులుగా కాకుండా దూరంగా ఉండాలి. ఉరుములు, మెరుపుల సమయంలో స్నానాలు చేయడం, పాత్రలు కడగటం వంటివి చేయరాదు. ఇనుప కడ్డీలు ఉన్న గొడుగులు వాడరాదు.
- పిడుగుపడే వాతావరణం ఉందన్నప్పుడు ఇంట్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయాలి. ఆ సమయంలో ఓల్టేజీ వచ్చి విద్యుత్తు ఉపకరకణాలు దెబ్బతింటాయి. నివారణకు తప్పనిసరి ప్రతీ ఇంటికి ఎర్తింగ్ చేయించాలి. ఫ్యూజులకు సరైన రేటింగ్ కలిగిన తీగను ఉపయో గించాలి. విద్యుత్తు బోర్డు నుంచి ప్లగ్‌ను తొలగిస్తే పూర్తి రక్షణగా ఉంటుంది.

- జాగ్రత్తలే రక్ష..

వైద్యాధికారి- సత్యనారాయణ

ఉరుములు, మెరుపులు ఉండేటప్పుడు చాలామంది బయట తిరుగుతుంటారు. ఎవరికి వారు స్వీయజాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. పొలాల్లో ఎత్తైన చెట్ల కింద తలదా చుకోవద్దు. మనుషులు పిడుగుపాటుకు గురైతే వెంటనే ఆస్పత్రికి తరలించాలి.

16న ఇంటర్ స్పాట్ కౌన్సెలింగ్

ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లకు ఈ నెల 16న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు పీటీజీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలి

ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఓపెన్ కాస్టులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని ఎకరానికి రూ.60లక్షలతో పాటు కుటుంబంలో ఒకరికి సింగరేణిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబుకు గురువారం రైతులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రైతులు అంజనేయులు గౌడ్, మధూకర్ గౌడ్, భగవంత్ రావు, సదయ్య, తిరుపతిపాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న అధికారికి సన్మానం

రెబ్బెన, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్‌గా పని చేసి రామగుండం 1వ ఏరియాకు బదిలీపై వెళ్లుతున్న పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతిని బెల్లంపల్లి ఏరియా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సంక్షేమ సంఘం నాయకులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షే మ సంఘం బెల్లంపల్లి ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజబాబు, పర్సేస్ అధికారి రవికుమార్, వీరస్వామి, గోపాలకృష్ణ, అనురాద, వరలక్ష్మి, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పత్తి సాగుపై అవగాహన

బెజ్జూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమిని గ్రామంలో రైతులకు పత్తి పంట సాగుపై వ్యవసాయ అధికారి నాగరాజు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 60సెంటీమీటర్ల వర్షం కురిసిన తర్వాతే రైతులు పత్తి విత్తనాలను చేలల్లో విత్తుకోవాలని సూచించారు. పంటల సాగుకు అవసరమైన వర్షపాతం నమోదు కాలేదని రైతులు తొందరపడి విత్తుకోవద్దని అన్నారు. పత్తి చేలల్లో రైతులు 3-6 సెంటీమీటర్లలో లోతులో విత్తనాలను విత్తుకుంటే మొక్కల ఎదుగుదల బాగుంటుందని అన్నారు. రైతులు అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బెజ్జూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని కుశ్నపల్లి గ్రామానికి చెందిన పూసాల బ్రహ్మయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మయ్య మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు దుబ్బుల వెంకన్న, పుల్లూరి సతీష్, తంగడిపల్లి మహేష్ ఉన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం మండలంలోని చిర్రకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును సందర్శించి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహిసస్తున్నామని అన్నారు. భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి త్వరగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు భూ సమస్యలపై దరఖాస్తులను సమర్పించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ పోచయ్య, ఆర్ఐ సాయి, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.


రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

గిరిజనుల సంక్షేమానికి..

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి జనజాతీయ ఉత్రక్ష గ్రామ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జనజాతీయ ఉత్రక్ష గ్రామఅభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 నుంచి 30 వరకు జిల్లాలో 102 గిరిజన గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి అవసరమైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి రోజు వారిగా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆధార్‌కార్డులు లేని వారిని గుర్తించాలని, బ్యాంకు ఖాతాలు లేని వారిని గుర్తించి ఖాతాలు తెరిపించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు నిర్ధారించాలని, స్వయం సహాయక సంఘాల్లో నమోదు వారిని గుర్తించి సభ్యులుగా చేర్పించాలన్నారు. విద్యుత్ సరఫరా లేని గ్రామాలను గుర్తించి అర్హులైన వారికి వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త వారికి జాబ్ కార్డులను అందించాలని సూచించారు. సమావేశంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

క్వార్టర్ కేటాయించాలి

శ్రీరాంపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కోసం క్వార్టర్ కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అసోసియేషన్ కార్యకలాపాల నిర్వహణకు క్వార్టర్ అవసరమని, అన్ని వసతులు కలిగిన క్వార్టర్‌ను కేటాయించాలని విజ్ఞప్తి చేయగా, జీఎం సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఎస్ఓ టు జీఎం, బీసీ లైజన్ అధికారి సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శులు మారుతి, బుచ్చయ్య, పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

శ్రీరాంపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి సంస్థకు చెందిన ఆప్‌మెల్ (ఏపీహెచ్‌ఎంఈఎల్) ఎండీ జె నాగరాజు సేవలు అభినందనీయమని జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. నాగరాజు ఈ నెల 30 రిటైర్ కానున్నందున ఆయనను శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ గురువారం జీఎం కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం(స్టోర్స్) మల్లయ్య, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వాలి

శ్రీరాంపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సింగరేణికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల నుంచి కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన సింగరేణి సీఎండీ ఎన్ బలరాంకు లేఖ రాశారు. ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కార్మికులు చేరుకున్నారని తెలిపారు.

ఖనిజాల ఉత్పత్తి రంగంలో
సింగరేణి ముందడుగు


ఒప్పంద పత్రాలను చూపుతున్న సింగరేణి సీఎండీ బలరాం, సంస్థల ప్రతినిధులు

మందమర్రిటౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి ముందడుగు వేసింది. ఖనిజాల ఉత్పత్తికి ప్రముఖ జాతీయ సంస్థ టీఎస్ఐఆర్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో గురువారం ఉమ్మడి అవగాహన ఒప్పందం చేసుకుంది. కీలక ఖనిజాల అన్వేషణ పరిశోదన, వినియోగం, ఉత్పత్తితో పాటు పర్యావరణ హిత పద్ధతుల్లో వినియోగంలో పరస్పర లాభదాయక ఒప్పందాన్ని భువనేశ్వర్‌లోని ఐఎంఎంటీ కార్యాలయంలో ఒప్పంద పత్రాలను సంతకాలు కూడా సింగరేణి చేసింది. ఈ సందర్భంగా సీఎండీ బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఖనిజాల రంగంలో అడుగు పెడుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందం జరగడం సంతోషంగా ఉందన్నారు. పద్మభూషన్ వీకే సరస్వత్ సమక్షంలో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. దీని వల్ల సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ముందుకు వెళ్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. కీలక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తిలో సాంకేతిక పద్ధతి ఈ ఒప్పందంలో ఉందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్టు గనుల్లో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్లు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించడం జరిగిందని, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్త సందర్భంగా విడుదలయ్యే ప్లైయాష్ వీటిని కనుగొనడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ తమ వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇందుకోసం ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. సింగరేణిలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొన్నామన్నారు. కేంద్రం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్ననేపథ్యంలో సింగరేణి కూడా కొన్ని బ్లాకుల్లో చేపట్ట డానికి సిద్ధమైందని తెలిపారు.

సింగరేణిలో నేచురల్ గ్యాస్ వినియోగానికి ఏర్పాట్లు

శ్రీరాంపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సింగరేణిలో నేచురల్ గ్యాస్ వినియోగానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్, కార్పొరేట్ జీఎం(ఈ అండ్ ఎం-ఓసీపీలు) రాజు అన్నారు. గురువారం పరిశీలన కమిటీ బాధ్యు డు, మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ మేజర్ శంకర్ కరాజాగీతో కలిసి శ్రీరాంపూర్ ఓసీపీలో నేచురల్ గ్యాస్ విని యోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివిధ యంత్రాలు నడిపేందుకు సింగరేణి ఓసీపీలలో ఇప్పటి వరకు డీజిల్, పెట్రోల్ వంటి ఇంధ నాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. వాటి వాడుకను తగ్గిం చి పర్యా వరణానికి మంచి చేయాలనే ఉద్దేశంతో నేచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహించేం దుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్య ంగా ఓసీ°ఎలలో నడిచే భారీ యంత్రాలలో డీజిల్‌కు బదులుగా నేచురల్ గ్యాస్‌ను వాడేందుకు అవసరమైన సాధ్యా సాధ్యాలను పరిశీలించేందుకు శ్రీరాంపూర్ ఏరియాలో కమిటీ సభ్యులు పర్యటిస్తున్నట్లు చెప్పారు. ఈ విధానంతో కాలుష్య నివారణ, సింగరేణికి ఆర్థిక లా భం జరుగుతుందని, మేలైన ఫలితాలు సాధిస్తావని వారు వివరించారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ ఓసీపీ పీఓ టి. శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, రక్షణాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.


సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు



రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి


నియామకపత్రాలను అందజేస్తున్న జీఎంవిజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం. విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం కారుణ్య నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మెడికల్ ఇన్వాలడేట్ వారి స్థానంలో ముగ్గురు ఉద్యోగ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ంగరేణి సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరే యువతీ, యువకులు తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఈ సందర్భంగా జీఎం సూచించారు.. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు జగ్గయ్య, బెల్లంపల్లి ఏరియా అధికారులు సంఘం అధ్యక్షుడు, ఖైరిగూడ పీఓ మచ్చగిరి నరేందర్, ఎస్ఓటు జీఎం రాజమల్లు పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

శ్రీరాంపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ మహిళా విభాగం అధ్యక్షురాలు శేషారత్నం, ఆర్‌జీ-1 ఏరియా మహిళా అధ్యక్షురాలు దార సుశీల, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అన్నారు. గురువారం వారు శ్రీరాంపూర్ ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్, డిస్పెన్సరీలు, జీఎం కార్యాలయం, ఇతర విభాగాలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగె స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్‌రెడ్డి, చాట్ల అశోక్, ఏరియా నాయకులు బ్రహ్మాచారి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నీలం సదయ్య, రమేష్, సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తొలకరి వానలకే తొందర పడొద్దు

● దుక్కులు సిద్ధం చేసుకోవాలి

● భూమిలో సరిపడా తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలి



విత్తనాలు పెడుతున్న రైతులు(ఫైల్)

కౌటాల/బెజ్జూరు/హాజీపూర్, జూన్ 12 (ఆంధ్ర జ్యోతి): తొలకరి జల్లులు పడగానే రైతులు తొందర పడి విత్తనాలు వేయడం మంచింది కాదు. విత్తనాలు సరిగా మొలకెత్తడానికి భూమిలో తగినతేమ ఉండాలి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేయకుండా కొంచెం సమయం గడిచి, భూమి తడిచి, తగినంత వర్షం కురిసిన తర్వాతే విత్తనాలు వేస్తే మంచి ఫలితం ఉంటుంది. తొలకరికి ముందే భూసార పరీక్షలు చేయించుకోవాలని, పొలంగట్లను తయారు చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకో వాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో వానాకాలంలో సుమారు 4.10లక్షలఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

● భూమి సరిగ్గా తడవదు..

తొలకరి వర్షం చాలా తక్కువగా ఉంటే భూమి సరిగ్గా తడవదు. విత్తనాలు మొల కెత్తడానికి సరిపడా తేమ ఉండదు. తొలకరివర్షం వచ్చినప్పుడు గాలి కూడా ఎక్కువగా ఉంటుంది. విత్తనాలు గాలి తీవ్రతకు ఎగిరి పోయే అవకాశం ఉంది. తొలకరి వర్షం వచ్చినప్పుడు కొన్ని పురుగులు, తెగుళ్లు విత్తనాలకు సోకే అవకాశం ఉంటుంది. రైతులు సరైన వర్షాపాతం, అనువైన సమయం రాక ముందే విత్తనాలు వేయడంవల్ల రైతులు నష్టాల పాలవుతారు. తొలకిరి వర్షాలకే విత్తనాలు విత్తుకోవడం మంచిది కాదు. కనీసం 70మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదయ్యాకే విత్తనాలు పెడితే మంచిది.

● అనువైన సమయం..

జూన్ రెండోవారం నుంచి జూలై 20వరకు పత్తి విత్తనాలు వేసుకోవచ్చు. జూన్ నుంచి జూలై మూడో వారం వరకు మొక్కజొన్నలు విత్తుకోవచ్చు. జూన్ రెండో వారం నుంచి జూలై రెండోవారం వరకు కందిపంట వేసుకోవచ్చు, జూలై నుంచి నీటి వసతిని బట్టి మిరప నారు పోసుకోవాలి. సెప్టెంబరు మొదటి వారం వరకు మొక్కలు నాటుకునేలా ప్రణాళికతో వెళ్లాలి. జూన్ ఆరంభం నుంచి చివరి వరకు వరినార్లు పోసుకోవడానికి అనువైన కాలంగా వ్యవసాయాధికారులు చెబుతున్నారు. తాలు గింజలు, కలుపు విత్తనాలు వేరుచేసి నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి. సర్టిఫైడ్ విత్తనాలు కానీ, పరిశోధన స్థానం నుంచి సేకరించిన విత్తనాలను కానీ తీసుకోవాలి. ఏ విత్తనమైనా మొలక శాతం తెలుసుకోకుండా నారు పోయకూడదు. ఎంపిక చేసిన విత్తనాలను శుద్ధిచేసిన 12గంటల తరువాతనే భూమిలో విత్తుకోవాలి.

● భూమి తడిసిన తర్వాతే..

పత్తి, సోయాబీన్, మినుము, పెసర తదితర విత్తనాలు నాటాలంటే భూమి కనీసం 15సెంటీమీటర్ల లోతు తడిసిన తర్వాత విత్తుకోవాలి. ఇటీవల కురిసిన వర్షాలకు విత్తనం వేయవద్దని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. వాతావరణం చల్లబడిన తర్వాతే విత్తుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ ముందస్తుగా విత్తుకున్నా వర్షాభావ పరిస్థితులు తలెత్తితే మొలక చనిపోయే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతం నీటి వసతి ఉన్నవారు విత్తుకోవచ్చు. వర్షాధారంగా సాగు చేసేవారు సమృద్ధిగా వానలు కురిసే వరకు ఆగాలి. రైతులు పంటలపై తీసుకునే శ్రద్ధ పొలం గట్టుపై నీటి కాలువలపై తీసుకోవడం లేదు. దీంతో వయ్యారి భామ, మాల మాతంగి, నీరుగొబ్బి, గొంగల గరకు, గరక రాకాసి, తుంగ వంటి మొక్కలు పెరిగి పంటకు వివిధరకాలైన తెగుళ్ల వచ్చేందుకు కారణమవుతాయి. వేసవిలోనే తప్పని సరిగా పొలం గట్లు, కాలువల్లో కలుపు లేకుండా చూసుకోవాలి.

పచ్చిరొట్ట సాగు..

తొలకరి వర్షాలకు పచ్చిరొట్ట, జీలుగ, పిల్లి పెసర, అలసంద, జనుము మొదలైన పంటలను పండించి భూమిలో కలియదున్నాలి. దీంతో ఎకరాకు 20నుంచి 30కిలోల యూరియాను ఆదా చేయవచ్చు. భూమి ఆరోగ్యంగా ఉంటుంది. జనుము, పిల్లి పెసర పంటలు ఎరువులు గానే కాకుండా పశువుల మేతకు సైతం ఉపయోగపడుతాయి.

అధికారుల సూచనలు పాటించాలి..

- ప్రేమలత, వ్యవసాయాధికారి, కౌటాల



రైతులు దిగుబడులు సాధించేందుకు అధికారుల సూచనలు పాటించాలి. కొన్ని ప్రాంతాల్లో వర్ష సూచన ఆధారంగా పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనాలు నాటు తారు. కానీ అలా చేయడం వల్ల వర్షం లేకపోతే పంట మొలకెత్తదు. భూమిలో సరిపడా తడి ఉన్నప్పుడే విత్త నాలు పెడితే ఇబ్బందులు ఉండవు.

పల్లెల్లో..రేషన్ కష్టాలు

(5వ పేజీ తరువాయి)

పరిస్థితి తయారైంది. ప్రజల గోడును అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విస్మయం వ్యక్తం అవుతుంది, ఇప్పటికైనా రేషన్ దుకాణాలు లేని గ్రామాల్లో దుకాణాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పనులు వదులుకుని దుకాణాలకు వస్తున్నాం..

దుర్కి అనిత, రాజారం



రేషన్ బియ్యం కోసం కొన్ని కిలోమీటర్లు వెళ్లాల్సి రావడంతో రోజువారి కూలీ పనులను వదులుకోని దుకాణం వద్దకు పరుగులు తీయాల్సి వస్తుంది. ప్రతీ నెల ఈ విధంగా పనులను మానుకోని బియ్యం కోసం వెళ్లాల్సి రావడం ఇబ్బందిగా మారింది.

ఆటోల ద్వారా రేషన్ సరకులు..

ఇందూరి కమల, తంగళ్లపల్లి



మా గ్రామం నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాలిగాం గ్రామంలోని రేషన్ షాపు కోసం లగేజీతో రూపాయలు 150 చెల్లించాల్సి వస్తుంది. అయినా రేషన్ బియ్యం తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. రేషన్ షాపు ఏర్పాటు చేసి న్యాయం చేయాలి.

ఉన్నతాధికారులకు నివేదించాము..

బికర్ణ దాస్ తహసీల్దార్, భీమిని



మండలంలో రేషన్ దుకానాలు లేని గ్రామాల వివరాలను ప్రజల ఇబ్బందులను జిల్లా ఉన్నతాధికా రులకు గతంలో నివేదించాము. వారి ఆదేశాల మేరకు తదుపరి కార్యచరణ ఉంటుంది. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే ఏర్పాటు చేస్తాం.

గూడెం ఆలయ హుండీ లెక్కింపు

దండేపల్లి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): జ్యేష్ఠ పౌర్ణమి పురస్కరించుకోని దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయానికి రూ.8,45,873 ఆదాయం సమాకురిన్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ వెల్లండిచారు. గురువారం జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ నవీన్, ఆలయముఖ్య అర్చకుడు గోవర్ధన రఘుస్వామి, ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. 87 రోజుల పాటు భక్తులు స్వామికి కానుకలుగా, వ్రతాలు, రసీదులు, ఇతరల ద్వార వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. ఈహుండీ లెక్కింపులో ఆలయ వేదపండితులు దుద్దిళ్ల నారాయణశర్మ, అర్చకులు రామక్రిష్ణస్వామి, సురేష్‌స్వామి, ఆలయ సినియర్, జూనియర్ అసిస్టెంట్‌లు చంద్రశేఖర్, కెవి సత్యనారాయణ, ప్రతాప్‌సింగ్, ఆలయ అర్చకులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఇంటర్ ప్రారంభం



కేజీబీవీలో ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న అధికారులు

కోటపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం ఇంటర్ బైపీసీ తరగతిని ఎంపీడీవో లక్ష్మయ్య, సెక్టోరియల్ అధికారిణి పద్మజ, విద్యాశాఖ క్వాలిటీ కంట్రోల్ అధికారి సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ముందుగా బైపీసీ తరగతి గదిని ప్రారంభించిన అనంత రం ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందించారు. ఎంఈవో వెంకటేశ్వర్లు, ఎంపీవో అక్తర్ మొ హియొద్దీన్, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కృష్ణమూర్తి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి హరిత పాల్గొన్నారు.

ఎస్టీపీపీలో ఎంఎన్‌జీఎల్ బృందం పర్యటన

జైపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో గురువారం మహారాష్ట్ర న్యాచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఎంఎన్‌జీఎల్) బృందం పర్యటించినట్లు ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. జీఎం (ఓసీ పీఎస్) డీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో బృందం అధికారులు ఎస్టీపీపీలోని ఫైన్స్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. థర్మల్ ప్లాంట్‌లో లిక్విడ్ న్యాచురల్ గ్యాస్ వినియోగానికి అవసరమైన సదుపాయాలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో న్యాచురల్ గ్యాస్ వినియోగం ద్వారా కర్బన ఉద్గారాల తగ్గింపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని సభ్యులు పేర్కొన్నారు. ఎస్టీపీపీ అధికారులు జేఎన్ సింగ్, శివ ప్రసాద్, మురళీధర్, మదన్ మోహన్ పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఓబీసీలు ఏకం కావాలి

- బీసీ కులాల ప్రతినిధి గాజుల ముఖేశ్ గౌడ్

మంచిర్యాల క్రైమ్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాధికారం కోసం ఓబీసీలు ఏకం కావాలని బీసీ కులాల ప్రతినిధి గాజుల ముఖేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న ఐఏఎస్ పరికిపండ్ల శ్రీహరి రచించిన బీసీల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారి పరికిపండ్ల శ్రీహరి రచించిన ఓబీసీ పోరుబాట పుస్తకావిష్కరణ ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్నామని, బీసీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధ్యాయురాలి మృతి

కాసిపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి) : బడులు పునఃప్రారంభంరోజే ప్రభుత్వ ఉపాధ్యాయు రాలు సిడాం సంతోషి(50) అనారోగ్యంతో బుధవారం రాత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడం మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. సంతోషి దేవాపూర్ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా 2022 నుంచి విధులు నిర్వర్తిస్తోంది. సంతోషి మృతిపట్ల ఉపాధ్యాయ, గిరిజన సంఘాలు నివాళులు అర్పించాయి.

ద్విచక్రవాహనం చోరీ

మంచిర్యాల క్రైం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ముఖరాం చౌరస్తాలో ద్విచక్రవాహనం చోరీ అయినట్లు ఎస్సై ప్రవీన్ కుమార్ గురువారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పట్టణంకు చెందిన భరత్ రేన్వా తన టిఎస్19 2832నంబర్ గల స్కూటీనీ ఈ నెల 11న ఇంటి ముందు పార్క్ చేసి పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం చూసే సరికి స్కూటీ లేకపోవడంతో తన వాహనం చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్

లక్షెట్టిపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): చదువుకునే ప్రతీ విద్యార్థికి కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కనమల సాయికిరణ్ అన్నారు. పట్టణంలోని ట్రినిటి హైస్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యాయాధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో విద్యను అభ్యసించాలన్నారు. ఇప్పుడున్న కంప్యూటర్ యుగంలో చదువుతో పాటు చట్టాలపై కూడా అవగాహన తప్పకుండా అవసరం అన్నారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తన్న, ఏజీపీ సత్యం, సీని యర్ న్యాయవాదులు కారుకూరి సురేందర్, పద్మ, రాజేష్, తాజోద్దీన్, ప్రకాశంతో పాటు పాఠశాల ప్రిన్సిపల్, టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

పింఛను పంపిణీపై అధికారుల విచారణ

భీమిని, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పింఛను పంపిణీపై గురువారం మండలంలో భీమిని, చిన్నగుడిపేట గ్రామాల్లో డీఆర్‌డీఏ అధికారులు విచారణ చేశారు. పెన్షన్ ఎంక్వైరీ అధికారి ఎండీ అబ్దుల్ సలీమ్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి రూపాయలు 2016, 4016 పింఛను లబ్ధిదారులకు అందజేస్తున్నారా లేదా అనే వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పింఛన్లలో 2016 కు గానూ 16 చొప్పున లబ్ధిదారులకు ఇవ్వడం లేదని, మరి కొందరు 10 మాత్రమే బీపీఎంలు తమకు ఇస్తున్నారని అధి కారుల దృష్టికి తీసుకోని వెళ్లారు. చిల్లర లేవనే నెపంతో ఆయా గ్రామాల్లో 16 రూపాయలు ఇవ్వడం లేదని పింఛను దారులు అధికారుల కు తెలియజేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో బీపీఎం, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పింఛన్ల వివరాలను సేకరించారు. పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులను కలిసి వారి వద్ద వివరాలను సేకరించి జిల్లా అధికారులకు నివేదికలను అందిస్తామన్నారు. హెచ్‌ఆర్ మేనేజర్ రమేష్, శ్రీనివాస్‌గౌడ్, ఏపీఎం వసంత్, బీపీఎంలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగుపై అవగాహన

కోటపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గురువారం మండలంలోని రాంపూర్, దేవులవాడ గ్రామాల్లో ఐకార్ క్రీడ సంస్థకు చెందిన అధికారులు సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయంలో వివిధ రకాల పంటలు, సాగు తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ బానోత్ ప్రసాద్, ఏవో సాయికృష్ణ, ఐకార్ క్రీడ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నర్సింహులు, ఏఈవో వసుధ, రైతులు పాల్గొన్నారు.

రైతులపై అటవీ అధికారుల దౌర్జన్యం

కోటపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : దశాబ్దాలుగా పోడు వ్యవసాయం సాగు చేసుకుంటున్న రైతులపై అటవీ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని, దీన్ని మానుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. మండలం లోని పిన్నారం గ్రామంలో 50 ఏళ్లుగా పోడు వ్యవసాయం సాగు చేసుకుంటున్న సుంకె నగేష్ అనే రైతు చేనులో అటవీ అధికారులు గురువారం జేసీబీతో 5 ఫీట్ల పొడవైన మట్టిని తీసిన కంచె ఏర్పాటు చేశారన్నారు. పార్టీ నాయకులతో కలిసి చేనును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లా డారు. ఎంతో మంది రైతులు పోడు సాగు చేసుకుంటుండగా ఈ ఒక్క రైతు పైనే అటవీ అధికారులు పగబట్టి ఈ విధంగా చేయడం తగదన్నారు. దీనిపై మంత్రి వివేక్‌వెంకటస్వామి స్పందించి ఇలాంటి సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ దుర్గం అశోక్, పార్టీ కౌన్సిల్ మెంబర్ బత్తుల సమ్మన్న, మండల పార్టీ అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న, ఉపా ధ్యక్షులు లచ్చన్న, నాయకులు నాగేశ్వర్ రావు, మంత్రి రామయ్య, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తాండూర్: బెల్లంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా తాండూర్ మండలంలోని తాండూర్, రేచిని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉం టుందని ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

దండేపల్లి: సర్కార్ బడులు పేదల పాలిట వరంలాంటివని దండేపల్లి మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలోని రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రీ ప్రైమరీ తరగతులను ఎంఈవో చేతుల మీదిగా గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పాఠశాలలు బలోపేతం అవడానికి ఇది మంచి తరణమని గ్రామస్తులంతా సర్కార్ బడులో మీ పిల్లలను చ దివించాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూల్లూరి శ్రీనివాస్, స్థానిక పాఠశాల హెచ్‌ఎం బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయులు శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, అంగన్ వాడి టీచర్ ఉమ, గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లి: అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్‌లో చిన్నారు పిల్లలతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులకు దండేపల్లి సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, అంగన్‌వాడీ టిచర్లు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. అంగన్‌వాడిలో చేరిన చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. గ్రామాలోని మూడేళ్ల చిన్నారి పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. వారికి ప్రతిరోజు పౌష్టికాహారం అందించడంతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భీమారం : సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయరాదని భీమారం ఎస్‌ఐ శ్వేత పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ రాజకీయంగా, కుల, మత ప్రాంతీయంగా ప్రజల భద్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లో ఇతరకుల ఇబ్బందులు కలిగేలా, ఒక వర్గాన్ని కించ పరిచేలా పోస్టులు పెట్టొద్దన్నారు. సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసే వారు గమనించి షేర్ చేయాలన్నారు.

దండేపల్లి: లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలోని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల గంటల ప్రాతిపదికన పని చేసేందుకు అర్హులైన పీజీ, బీఈఎడ్ పూర్తి చేసి వారు దరఖాస్తు చేయాలని ప్రిన్సిపల్ రామగిరి రమేష్ తెలిపారు.

మోగిన బడిగంట



ఎంపీకే 3 ఇంక్లైన్ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ప్రారంభమైన పాఠశాలలు

జైపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు గురువారం ప్రారంభమయ్యాయి. జైపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలు అందించి ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయుడు నాగోతు శ్యాంసుందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మద్దుల సునీతలు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా ఉపాధ్యాయులను చైర్మన్ సునీత అభినందించారు.

భీమారం : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయి. పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను అందజేశారు.

మందమర్రిరూరల్ : పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికి చాక్లెట్లు, పూలు అందజేశారు. ఆదిల్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో దత్తుమూర్తి పుస్తకాలను అందజేశారు.

తాండూర్ : మండలంలోని పాఠశాలల్లో గురువారం బడిగంట మోగింది. మాదారం పంచాయతీ పరిధిలోని పోచంపల్లి గిరిజన గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష గ్రామస్తులతో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అంద జేశారు.

లక్షెట్టి పేట: మండలంలోని జెండవెంకటాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం అమ్మా నాన్న దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులచే వాళ్ల తల్లితండ్రుకు ప్రత్యేకంగా సన్మానించడంతో పాటు పిల్లలకు వాళ్ల దీవెనలను అందింపజేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాంను అందజేసారు. అదేవిధంగా ఓస్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్స్ పెన్సిల్స్ బ్యాగ్స్‌ను కూడా అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ నీరజ, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ఉన్నతపాఠశాల హెచ్‌ఎం యశోధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూర్ : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని తహసీల్దార్ జ్యోత్స్న అన్నారు. గురువారం మండలంలోని ఎంపీకే 3 ఇంక్లైన్ ప్రభుత్వ యుపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూని ఫాంలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, చంద్రశేఖర్, బానేష్, రెవెన్యూ సిబ్బంది పద్మ, రాజేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

●ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనందిస్తామని ఎంఈవో మల్లేశం అన్నారు. గురువారం తాండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోటపల్లి : మండల వ్యాప్తంగా పాఠశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థులను ఆహ్వానించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సరస్వతి మాతకు పూజ చేశారు. అన్ని పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందించారు.

నస్పూర్ : నస్పూర్ జిల్లా పరిషత్ పాఠశాల పేద విద్యార్థులకు గురువారం మాజీ సర్పంచు గోపాల్ రావు దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయురాలు జహారా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాజీపూర్ : గడ్‌పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలోని మండల విద్యాధికారి పి తిరుపతిరెడ్డి విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఘన స్వాగతం పలికి వారికి పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫాంలు అందజేశారు.

చెన్నూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు గురువారం ప్రారంభం కాగా పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. పాఠశాలలను పూలతో అలంకరించారు. పుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లక్షెట్టిపేటలో పాఠ్యపుస్తకాలతో విద్యార్థులు



జైపూర్‌లో

ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

దండేపల్లి జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల దాసు డిమాండ్ చేశారు. గురువారం దండేపల్లిలో రాజలింగయ్య కాలనిలో ఏర్పాటు చేసిన 3వ మండల మహాసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. పేదలకు వి ద్యా వైద్యం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

జిల్లా కేంద్రంలో ప్రజలకు వైద్యం అందక కరీంనగర్, హైదరాబాద్, వరంగల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొం దన్నారు. ఈనెల 21, 22న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఐ ప్రదర్శన, బహిరంగ సభ మహాసభలను జిల్లా ప్రజలందరు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్ర మానికి ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, జాతీయ కార్యవర్గభ్యుడు చాడ వెంకటరెడ్డి హాజరుకానున్నారు.

కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పెర్క రాజేష్, నాయకులు మేదరి దేవవరం, నీరటి కమల, గొంటి భూమన్న, మారుతీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

మందమర్రిటౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గాంధీనగర్‌లో గురువారం ఓ నివాసంలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పట్టుకున్న వారి వద్ద నుంచి రూ. 9500 నగదు, 3 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఇంట్లోకి వెళ్లి పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా మరో ముగ్గురు పారిపోయారని తెలిపారు. ఎవరైనా అసాంఘీక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని ఎస్‌ఐ తెలిపారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

వేమనపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలో వన మహోత్స వాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో కుమారస్వామి సూచించారు. గురువారం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 104000 మొక్కలు నాటాల్సి ఉందని పేర్కొన్నారు. మొక్కలు నాటేందుకు ప్రదేశాలను గుర్తించాలన్నారు. మొక్కల సంరక్షణ కోసం వాచర్‌లను గుర్తించి చేపట్టాల్సిన చర్యలను వివరించాలన్నారు. నాటిన మొక్కలను ప్రత్యేకంగా శ్రద్ధ వహించి పెంచాలన్నారు. మొక్కల పెంపకంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో సత్య ప్రసాద్, డిప్యూటి రేంజ్ ఆఫీసర్, ఎఫ్ఎస్‌వో బేగ్, ఎక్సైజ్ ఎస్‌ఐ వెంకటరమణ, ఎంఈవో శ్రీధర్‌రెడ్డి, వెటర్నీటీ డాక్టర్‌లు సుప్రియ, పవన్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



రైతు భరోసా ఇంకెప్పుడు?

- జిల్లాలో వానాకాలం సాగుకు సన్నద్ధం
- పెట్టుబడి సాయం కోసం దిక్కులు చూస్తున్న అన్నదాతలు
- విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు తప్పని తంటాలు

చింతలమానేపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్న అన్నదాతు రైతు భరోసా కోసం వేచి చూస్తున్నారు. రైతులు చేన్లను చదును చేసుకోవడంతో పాటు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకునే సమయమిది. గ్రామాల్లో విత్తనం పండగ తర్వాత విత్తనాలు విత్తుకునేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో రైతులకు యాసంగి, వానాకాలం సీజన్లకు సంబంధించి రైతు బంధు పథకం ద్వారా పంటల పెట్టుబడి కోసం సాయం అందిస్తూ వచ్చింది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకం పేరును మారుస్తూ రైతు భరోసా పేరిట పెట్టుబడి సాయాన్ని అందజేస్తోంది.

గతంలో ఎకరానికి రూ. 5వేలు ఇచ్చే వారు. ప్రస్తుతం వెయ్యి పెంచి రూ. 6వేలను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తున్నది. సీజన్ ప్రారంభం కావడంతో రైతు భరోసా రాకపోవడంతో గ్రామాల్లో ఇంకెప్పుడు ఇస్తారన్న వాదనలు విన్పిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయాన్ని అందిస్తే రైతులకు ఇబ్బందులు ఉండవంటున్నారు. కానీ మరింత జాప్యం చేస్తే పెట్టుబడి లేక సాగు పనులు వెనుకబడిపోయే అవకాశం ఉందంటున్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు రైతు భరోసాపై ఊసెత్తకపోవడంతో అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు.

యాసంగిలో ఇలా..

జిల్లాలో యాసంగి సీజన్‌లో మొత్తం 1,42,155 మంది రైతులు ఉండగా, ఇందులో నాలుగైదు ఎకరాల లోపు 87,062 మంది రైతులు రూ. 95,36,93,491 సాయం పొందారు. అయితే 55,093 మంది రైతులు ఇంకా పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. జనవరి నుంచి ఏప్రిల్ వరకు విడతల వారీగా నాలుగైదు ఎకరాల లోపు రైతులకు సాయం అందజేయగా ఇంకా 50వేల పైచిలుకు రైతులు యాసంగి పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో జిల్లాలో 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా ఇప్పటికే యాసంగి పెట్టుబడి రాని ఉండడం, మళ్లీ వానాకాలం సీజన్ ప్రారంభం కావడం, పెట్టుబడిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వక పోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.

సమయానికి అందకుంటే..

సమయానికి ప్రభుత్వ సాయం అందకపోవడంతో రైతులకు మళ్లీ వడ్డీ వ్యాపారులే దిక్కవుతున్నారు. అధిక వడ్డీలైనా అప్పులు చేయక తప్పడం లేదు. అప్పులు చేస్తూ ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. మే మొదటి వారంలోనే పెట్టుబడి సాయాన్ని అందజేస్తే రైతులకు కొంత ఉపయోగకరంగా ఉండేదనన్న వాదనలు విన్పిస్తున్నాయి. రైతులకు చేతిలో డబ్బులు ఉంటేనే ఎరువులను తరలించడం, విత్తనాలు కొనుగోలు, ట్రాక్టర్ యంత్రాలకు అద్దెలు చెల్లించడం, సేంద్రియ ఎరువుల తరలింపు వంటి పనులను చేపడుతారు. పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడంతో గత్యంతరం లేక రైతులు దళారుల వద్ద వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నారు. జిల్లాలోని పలువురు ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులతో ముందస్తుగానే ఒప్పందాలు చేసుకుంటారు. పెట్టుబడికి అయ్యే ఖర్చంతా తాము ఇస్తామని పంటలు పండిన తర్వాత తాము చెప్పిన వడ్డీలు ఇవ్వాలని రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు చెబుతున్నారు.

ఏటా మే చివరలో..

జిల్లాలో రైతులు ఏటా మే చివరిలోనే వానాకాలం పంటల సాగు పనులను ప్రారంభిస్తారు. ఇప్పటికే సాగు సందడి కన్పిస్తురంరది. అయినా ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అందించడం లేదంటున్నారు. వానాకాల సీజన్‌కు ముందే పెట్టుబడి సాయాన్ని అంద జేసి ఉంటే విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేసుకొని సిద్ధంగా ఉంటారు. వర్షాలు కురవగానే పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ సహాయం అందించ డంలో ప్రతీ సారి జాప్యం జరగడంతో ప్రభు త్వ సహాయం అక్కరకు రాకుండా పోతుంద న్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించి ఉంటే కొంత మేరకైనా ఇబ్బందులు తప్పేవని రైతులు చెబుతున్నారు. ఎలాగో అప్పు చేసి పంటలను సాగు చేస్తున్నా.. పెట్టుబడి సాయం ఆలస్యమైతే ఇతర అవసరాలకు ఖర్చయ్యే అవకాశం ఉందంటున్నారు. సమయానికి చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

బడిబాట విజయవంతం చేయాలి



చిన్నారులకు పుస్తకాలు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలన్నారు. బడి వయస్సు గల ప్రతీ విద్యార్థి పాఠశాలలో ఉండాలన్నారు. ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ పోరాటాల వల్లే ఎస్సీ వర్గీకరణ



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గుండ థామస్

కాగజ్‌నగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గుండ థామస్ తెలిపారు. కాగజ్‌నగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో అనేక ప్రాణ త్యాగాలు, జైలు శిక్షలు, లాఠి దెబ్బలకు గురైనట్టు చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, కిషన్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కిషోర్ బాబు, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మహేష్, ఆశీర్వాదం, మండల ఇన్‌చార్జి గద్దర్ కిషోర్ బాబు, కో ఇన్‌చార్జిలుగా కంబాల రమేష్, నక్క విజయ్, ఎం.మహేష్, రాజయ్య, పోశం, లక్ష్మణ్, లావణ్య, సరిత, నిర్మల, లక్ష్మి స్వప్న పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

వాంకిడి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డొంగ్రి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అర్జుగుడ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మంలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త బి శారద, ప్రధానోపాధ్యాయురాలు ధర్మబాయి, కార్యదర్శి శివ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి, లత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్యారాణి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది రాణి, సాగర్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పీతాంబర్, అంగన్‌వాడీ టీచర్‌లు సారిక, లలిత పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత



మంజూరు పత్రం ఇస్తున్న డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు

ఆసిఫాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో తారక రామానగర్, ఎడవెల్లి కాలనీల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, నాయకులు ఆసీఫ్ అలి, మహ్మద్ అబ్దుల్, రఫ్, ఖలీం పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతగా నిర్మించాలి

కెరమెరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతగా నిర్మించాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆయన కోటారి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన గ్రామ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమలోఓ మండల ప్రత్యేక అధికారి వెంకట్, ఎంపీడీవో అంజద్ పాషా, ఏఈ రత్నం, కార్యదర్శులు సతీష్, భోజ్జిరావ్, తరుణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ధ్యేయం

బెజ్జూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రామ్మోహన్ అన్నారు. మండలంలోని గబ్బాయి, ముంజంపల్లి గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

జిల్లాలో వర్షం

ఆసిఫాబాద్/లింగాపూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. పగటి వరకు వాతావరణం పొడిగా ఉండగా, సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. లింగాపూర్ మండలంలో బుధవారం ఉదయం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. మాన్కుగూడ సమీపంలో నైతం భీంరావు చేనులో పిడుగు పడింది, ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకోలేదని స్థానికులు తెలిపారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌ఎం పోస్టులుభర్తీ, పోస్టుల సంఖ్య పెంచాలని, పీఆర్సీ ఏరియార్స్‌తో పాటు పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని గురువారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఆధ్వర్యంలో 2వ ఏఎన్‌ఎంలు రెబ్బెన మెడికల్ అధికారి సుజిత్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రమీల, సునిత, వనిత పాల్గొన్నారు.

యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

రెబ్బెన, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా వైస్ ప్రసిడెంట్ పేరం శ్రీనివాస్ తెలిపారు. గురువారం బెల్లంపల్లి ఏరియా కేంద్ర కార్యాలయం గోలేటిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సెంట్రల్ కమిటీ సెక్రటరిస్ సంఘం ప్రకాష్‌రావు, ఏరియా సెక్రటరి బూర శ్రీనివాస్, సోకాల శ్రీనివాస్, మాసాడి నారాయణ, కైరిగూడ పిట్ సెక్రటరి భాస్కరచారి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో కొత్త పుంతలు తొక్కాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు, పాల్గొన్న అధికారులు

కాగజ్‌నగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైతులు, శాస్త్రవేత్తల భాగస్వామ్యంలో వ్యవసాయ రంగంలో కొత్త పుంతలు తొక్కాలని ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామంలోని రైతువేదికలో గురువారం ప్రొపెఫసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ కృషి కేంద్రం బెల్లంపల్లి శాఖ, కాగజ్‌నగర్ ధనుకా అగ్రిటెక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత కృషి కల్ప అభియాన్ కార్యక్రమ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తేవాలన్నారు. తద్వార పటిష్టమైన, సమగ్రత కలిగిన వ్యవసాయాన్ని ప్రొత్సహించడమే కాకుండా పంట దిగుబడి కూడా అధికంగా వస్తోందన్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేయడంతో పంటలపై పూర్తి అవగాహన ఉంటుంద న్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని కోరారు. రసాయనిక ఎరువులు, పురుగులు మందులు వాడకుండా వ్యవసాయ శాస్త్రవేత్త సలహాలు పాటించి పంట మార్పిడి పద్ధతులను రైతులు పాటించాలన్నారు. బెల్లంపల్లి ప్రొగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేసే ఉద్దేశ్యంతో పాటు తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయననాలను వినియోగించడంతో నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటంతో భావితరాల వరకు సాగును అందించవచ్చన్నారు. పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చన్నారు. చెట్లను పెంచడంతో పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్త నాగరాజు మాట్లాడుతూ వానాకాలం సాగు చేసే పంటలు వాటి చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన అంశాను వివరించారు. సమావేశంలో అగ్రిటెక్ ప్రయివేటు లిమిటెడ్ కంపెని శాస్త్రవేత్త శంకర్, కాగజ్‌నగర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శైలేష్, సృజన, ధునకా అగ్రిటెక్ ప్రయివేటు లిమిటెడ్ కంపెని ఏరియా మేనేజర్ నగేష్, మార్కెటింగ్ మేనేజర్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

సిర్పూర్(యు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయ రుణాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సిర్పూర్(యు) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శైలేష్ అన్నారు. మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు మాయ మాటలు చెప్పి మీకు లోన్‌లు ఇప్పిస్తామని మోసం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. వాటిని నమ్మకూడదని సూచించారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

వాంకిడి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న ఫోన్‌ను ఎస్సై ప్రశాంత్ గురువారం బాధితుడికి అప్పగించారు. వాంకిడి మండలంలోని సరండి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి సెల్‌ఫోన్ ఇటీవల పోగొట్టుకున్నాడు. తన సెల్‌ఫోన్ పోయిందని వాంకిడి పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేఆడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడు దుర్గం తిరుపతికి సెల్‌ఫోన్ అప్పగించినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్‌ను గుర్తించిన కానిస్టేబుల్ నయిమ్‌ను ఎస్సై అభినందించారు.

సంత్ కబీర్‌దాస్ పురస్కారం అందజేత



పురస్కారం అందుకుంటున్న అశోక్ మహోల్‌కార్

వాంకిడి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బీఎస్‌ఐ జిల్లా అధ్యక్షుడు మహోల్‌కార్ అశోక్ సంత్ కబీర్‌దాస్ జాతీయ పురస్కారం 2025ను గురువారం మహారాష్ట్రలోని నాగపూర్‌లో అందుకున్నారు. నాగపూర్‌లోని సంత్ కబీర్‌దాస్ లైబ్రరీ బుద్ధ విహార్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంత్ కబీర్‌దాస్ 627వ జయంతి వేడుకల్లో నేపాల్ దేశ ఆరోగ్యశాఖ మంత్రి శత్రుఘన్ ప్రసాద్ సింగ్, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మాజీ న్యాయమూర్తి సత్యశోధక్ శివదాస్ నారాయణ మహాజన్, సావిత్రిబాయి పూలే వంశస్థులు అఖిల భారత కవిసమ్మేళన అధ్యక్షుడు నివాస్‌పాటిల్, చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అణగారిన సమాజం కోసం నిరంతరం పనిచేస్తు వారిని చైతన్యవంతులుగా చేయడానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేసినట్లు అఖిల భారతీయ అంబేద్కర్ సాహిత్య, సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మధు బావల్కర్, క్రాంతికారి సంత్ కబీర్‌దాస్ అకాడమీ జాతీయ అధ్యక్షుడు పూల్‌రులే(నాగ్‌పూర్) తెలిపారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

రెబ్బెన, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేస్తున్నదని తెలిపారు. పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు విజయరాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అంతిమ సంస్కారానికి ఎమ్మెల్యే చేయూత

కౌటాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రవీంద్రనగర్‌కు చెందిన శ్యామూలి దాస్ మృతి చెందడంతో అంతిమ సంస్కారం కోసం కట్టెలకు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందజేశారు. కట్టెలకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కోనేరు కోనప్ప ఉచితంగా కట్టెలను అందజేశారు

పాఠశాలలు పునఃప్రారంభం



వాంకిడిలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

వాంకిడి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచిప్రభు త్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో సెలవుల అనంతరం విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పూల బొకేలు అందజేస్తూ స్వాగతం పలికారు. పాఠశాలలు పనర్ ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు సకాలంలో పాఠశాలకు రావాలని వాంకిడి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నటరాజ్ కోరారు.

సిర్పూరు(టి), (ఆంధ్రజ్యోతి): సిర్పూరు(టి) మండలంలో గురువారం పాఠశాలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు.. పాఠశాలలు పునఃప్రారంభం కావటంతో పరిసరాల పరిశుభ్రతను కూడా ముందస్తుగా చేయించారు. బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేట్టు తల్లితండ్రులు బాధ్యత తీసుకోవాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సూచించారు.



జైనూర్‌లో పుస్తకాలు పంపిణీ చేస్తున్న మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మోతుబాయి

జైనూర్, (ఆంధ్రజ్యోతి): స్థానిక బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతీబాయి, ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ సమాఖ్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజే స్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొత్తం 47 పాఠశాలలు గురువారం ప్రారం భమయ్యాయని మండల విద్యాధికారి యం శ్రీనివాస్ అన్నారు. మొదటి రోజే విద్యార్థుల కు పాఠ్యపుస్తలు అందజేశామని తెలిపారు. 60శాతం పాఠశాలల్లో ఏకరూప దుస్తులు అందజేశామని తెలిపారు. ఎంఈవో వెంట సీఆర్‌పీ సంజీవ్ తదితరులు ఉన్నారు.